# టేకాఫ్ అవుతుండగా కుప్పకూలిన విమానం 18మంది మృతి

ఖాట్మండ్ : నేపాల్ రాజధాని కాఠ్మాండూలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. త్రిభువన్ ఎయిర్పోర్టులో టేకాఫ్ తీసుకొనే సమయంలో ఎయిర్క్రాఫ్ట్ కుప్పకూలి 18మంది మృఎతి చెందారు. ఖాట్మండ్ : నేపాల్లో జరిగిన విమాన ప్రమాదంలో 18మంది మరణించగా, ఒకరు గాయపడ్డారు.

ఈ ఘటన బుధవారం రాజధాని నగరం కాఠ్మండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం టేకాఫ్ అవుతుండగా జరిగింది. బుధవారం ఉదయం 11 గంటలకు శౌర్య ఎయిర్లైన్స్కు చెందిన విమానం కాఠ్మాండూ నుంచి పోఖారాకు బయలుదేరింది. రన్వేపై నుంచి టేకాఫ్ అవుతుండగానే ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దాంతో మంటలు చెలరేగి విమానం దగ్ధమైంది. ప్రమాదానికి ముందు విమానం కూలుతున్న దృఎశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శకటాలు, ఇతర సహాయక బృఎందాలు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సయమంలో విమానంలో మొత్తం సిబ్బందితో సహా 19మంది ఉన్నారు. పైలట్ మినహా విమానంలో 18మంది మృఎతి చెందినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన మరో పైలట్ను ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

మరోవైపు ఈ ఘటనతో కాఠ్మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసినట్లు స్థానిక మీడియా తెలిపింది. దీంతో నేపాల్తో పాటు అంతర్జాతీయ విమాన రాకపోకలపై ప్రభావం పడింది.

# రాజధాని పనులపై టెక్నికల్ కమిటీ



- ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్ శాఖ
- ఏడుగురు సభ్యులతో కమిటీ
- నెల రోజుల వ్యవధిలో నివేదిక

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాజధానిలో నిలిచిపోయిన పనులను ముందుకు తీసుకువెళ్లలేందుకు, అందుకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలు అమరావతి కేపిటల్ సిటీ లో ఉన్న సమస్యలను గుర్తించి సూచనలు చేయనుంది. పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ ఛైర్మన్ గా మొత్తం ఏడుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు ఏర్పాటు చేసింది. కమిటీలో సభ్యులుగా ఆర్ అండ్ బీ , వీఎంసీ, ఏపీసీపీడీసీఎల్, ఏపీసీఆర్డీఏ, ఏడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లు, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ డిపార్ట్ మెంట్ నుంచి ఒక ప్రతినిది ఉంటారు. ఏపీసీఆర్డీఏలో పనులకు సీఆర్డీఏ సీఈ కన్వీనర్ గాను, ఏడీసీఎల్ పనులకు కన్వీనర్ గా ఏడీసీఎల్ సీఈ ఉంటారు. మొత్తం 9 అంశాలపై ఈ కమిటీ నివేదిక ఇవ్వనుంది. నెలరోజుల్లోగా కమిటీ నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

రాజధాని నిర్మాణంలో పనుల ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేయడానికి సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. మే 2019 నుంచి నిలిచిపోయిన వివిధ భవనాల పటిష్టత ను అంచనా వేయనున్నది. దీనికోసం గుర్తింపు పొందిన సంస్థల నుంచి సలహాలు, సూచనలను టెక్నికల్ కమిటీ తీసుకోనున్నది. రోడ్లు,డ్రైనేజీ,వాటర్ సప్లై కోసం వేసిన పైప్ లైన్లు,విద్యుత్,కమ్యూనికేషన్ పనులకు జరిగిన నష్టాన్ని కమిటీ అంచనా వేయనుంది. పలు ప్రాంతాల్లో మిగిలి ఉన్న మెటీరియల్ క్వాలిటీని, పైప్ లు,ఇనుము,ఇతర మెటీరియల్ సేవా సామర్థ్యం అంచనా వేయనున్నది. అవసరమైన చోట తిరిగి పరికరాలు అమర్చడంపై సూచనలు ఇవ్వనుంది. నిలిచిపోయిన అన్ని పనులపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై సిఫార్సులు చేయనుంది.

నిలిచిపోయిన పనులు ఎక్కడి నుంచి ప్రారంభించాలనే దానిపై నిర్ధిష్టమైన సూచనలను ఈ కమిటీ చేయనుంది.

# సీఎం చంద్రబాబు పట్టుదల, కేంద్రం ప్రోత్సాహంతో రాష్ట్రం అభివృద్ధి

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని పారిశ్రామికాభివృఎద్ధిలో పరుగులు పెట్టిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి వరాల జల్లు కురిపించడం సానుకూల పరిణామమని చెప్పారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర అభివృఎద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు, సంస్కరణలు అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రానికి నిధులు కేటాయించడం సంతోషించదగ్గ విషయమని మంత్రి టి.జి భరత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ బలపడిన ప్రభావమే బడ్జెట్లో రాష్ట్రానికి అవసరమైన వనరులు పొందడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. పారిశ్రామికాభివృఎద్ధిని ప్రోత్సహించేందుకు వీలుగా విశాఖపట్నం– చెన్నై పారిశ్రామిక కారిడార్లోని కొప్పర్తి, హైదరాబాద్– బెంగళూరు పారిశ్రామిక కారిడార్లోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్లో నీరు, విద్యుత్తు, రైల్వే, రహదారి కల్పనలాంటి మౌలిక వసతులకు నిధులు అందించేందుకు బడ్జెట్లో హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రాన్ని అభివృఎద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృఎషి చేస్తామని మంత్రి టి.జి భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వాలంటరీ వ్యవస్థపై అధ్యయనం



- త్వరలో నిర్ణయం
- అసెంబ్లీలో మంత్రి వీరాంజనేయస్వామి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించడంతోపాటు వారికిస్తున్న రూ.5వేల వేతనాన్ని రూ.10వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం కావడంతో వారికిచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఆలస్యమవుతుండటంతో వాలంటీర్లంతా ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి తరుణంలో చంద్రబాబు ప్రభుత్వం వారికి శుభవార్త వినిపించడమే కాకుండా కీలక ప్రకటన చేసింది. ప్రకటన చేసిన మంత్రి వీరాంజనేయస్వామి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైసీపీ దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రశ్నోత్తరాల సమయం సందర్భంగా వాలంటీర్లకు సంబంధించిన ప్రశ్నను పంపించారు. దీనిపై సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వాలంటీర్ల వేతనాన్ని పెంచబోతున్నట్లు వెల్లడించారు. వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నామని, త్వరలోనే వారికి సంబంధించి మంచి నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ వ్యవస్థను కూడా రాష్ట్రంలో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తికరంగా మారిన వాలంటీర్ల విధులు వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి కొంత స్పష్టత రావాల్సి ఉందని ప్రభుత్వం చెబుతున్న తరుణంలోనే వారి వేతనాలను త్వరలోనే పెంచబోతున్నట్లు చెబుతుండటం ఆసక్తికరంగా మారింది. నిధుల కొరత వెంటాడుతున్న తరుణంలో రూ.10వేల పెంపు అనేది ప్రభుత్వానికి భారంగా మారుతుందా? అనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. వాలంటీర్లకు రూ.10వేల వేతనం పెంచి, వారి విద్యార్హతలను పరిశీలించి, వీరికి మూడు సంవత్సరాల కాలపరిమితితో మంచి ఉద్యోగంలో స్థిరపడేలా చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనికి సంబంధించిన విధివిధానాలు పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ మూడు సంవత్సరాల కాలంలో వీరికి ఎటువంటి విధులు కేటాయిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

## వైసీపీ ఎక్సైజ్ పాలసీపై..
# ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏమన్నారంటే?

అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఎక్సైజ్పై శ్వేతపత్రం విడుదల సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. మద్యంలో చాలా లోతైన విచారణ జరగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఎంతో దోపిడీ దీనిలో జరిగిందన్నారు. రూ.15000 కోట్లు కేంద్రం ఇస్తే ఆనందం వ్యక్తం చేశామని... అయితే రాష్ట్రంలో ఎన్నోవేల కోట్లు మద్యంలో దోపిడి జరిగిందని... ఆ సోమ్ము వచ్చి ఉంటే ఎప్పుడో పోలవరం పూర్తయి ఉండేదన్నారు. ఇంత దోపిడీ చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదల కూడదని అన్నారు. రాజకీయ కక్షసాధింపు కాదని.. తప్పుచేసిన వారికి శిక్ష పడి తీరాలని ముఖ్యమంత్రిని కోరతున్నట్లు పవన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏమన్నారనేది క్లుప్తంగా చూద్దాం..

**చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే రఘురామకృఎష్ణంరాజు..** లిక్కర్ విషయంలో అనేక లేఖలు కేంద్రానికి రాసినట్లు ఉండి ఎమ్మెల్యే రఘురామకృఎష్ణంరాజు తెలిపారు. ఇక్కడ 98 వేల కోట్ల ట్రాన్సాక్షన్ క్యాష్ ద్వారా నడిపారని.. దీనిపై ఎంక్వైరీ జరగాలని కోరుతున్నామని తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ జరిగిన సేల్లో 30 శాతం జరిగిందని అంచనా ఉందన్నారు. గతంలో కొన్ని శాంపుల్స్ పరిశీలిస్తే ఇంప్యూరిటీలు ఉండి కిడ్నీ ఇబ్బందులు వచ్చాయన్నారు. ఇంత మంది ఆరోగ్యం, లిక్కర్ కారణం గనుక దానిపైనా చర్యలు తీసుకోవాలని రఘురామకృఎష్ణంరాజు కోరారు.

**లిక్కర్, గంజాయి పెరిగిపోయింది: ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి..** నా క్యాంపెయిన్లో రోడ్డుపై అడుగడుగునా జే ట్యాక్స్ కట్టిన వారు అడ్డు వచ్చేవారని ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి అన్నారు. కడప శివారు ప్రాంతాల్లో లిక్కర్, గంజాయి ఎక్కువ అయిపోయిందని.. దీంతో ఒంటిరిగా ఉన్న మహిళలకు ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు. వారు ఒంటరిగా ఉంటే వారిపై ఎటాక్ చేస్తున్నారని తెలిపారు.

**అలాంటి దారుణాలు ఎవ్వరూ చేయలేదు: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ..** ఒక్కరోజు కూడా నిలువ లేకుండా రా సరుకును డిస్టిలరీల నుంచి గత ప్రభుత్వం పంపిణీ చేసిందని తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అంతా క్యాష్ ట్రాన్సక్షన్ చేసి ప్రభుత్వాన్ని నడిపారన్నారు. లిక్కర్ విషయంలో మాజీ సీఎం జగన్ చేసిన దారుణాలు ఎవ్వరూ చేయలేదని మండిపడ్డారు. గతంలో ఉన్న బ్రాండ్స్ ఇంకా అమ్ముతున్నామని... అయితే వాటిని వెంటనే ఆపివేయకపోతే ఇబ్బందులు వస్తాయని చెవుతున్నామని అన్నారు.

**కేసీఆర్ ఎక్కడ దాక్కున్నారు.. కేటీఆర్ను ఓ రేంజ్లో ఆడుకున్న రేవంత్..** బ్రాండ్స్ అమ్మేవాడికి తెలియదు, కొనేవాడుకు తెలియదు కేవలం రేటు ద్వారానే చెబుతారన్నారు. ఒక పంచాయితీలో జే బ్రాండ్ తాగి 20 మంది చనిపోయారని తెలిపారు. ఢిల్లీలో 200 కోట్లు కోసం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి జైలుకు వెళితే ఇక్కడ నెలకు 200 కోట్లు సంపాదించిన ఈయన ఎన్నేళ్లు జైలులో ఉండాలని ప్రశ్నించారు. ఈ కేసును ఈడీకి అప్పగించాలన్నారు. **వారిని శిక్షించాల్సిందే: ఎమ్మెల్యే బుచ్చయ్య..** జగన్ నిర్వాకం వల్ల నాటు సారా, గంజాయి పెరిగిందని రాజమండ్ర రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. ధరలు నిర్ణయించేటప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేట్లు పరిగణలోనికి తీసుకోవాలన్నారు. తప్పులు చేసిన వారు పారిపోతున్నారని.. అటువంటి అధికరులను వెనక్కి పిలిచి శిక్షించాలని డిమాండ్ చేశారు. అమెజాన్ నుంచి ఒళ్లు గగుర్పొడిచే పార్సిల్.. బాక్స్ తెరిచి చూసి ఖంగుతిన్న యువతి, సమాచారాన్ని దాచేస్తున్నారు: ఎమ్మెల్యే కూన రవికుమార్ బేవరేజెస్ కంపెనీలు నుంచి డిపోకు వెళ్లకుండా నేరుగా షాపులకు వచ్చేవని.. ఎన్నికల సమయంలో కూడా ఇది జరిగిందని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. అధికారులు సమాచారాన్ని దాచిపెడుతున్నారన్నారు. ఇది కూడా కౌంట్ చేయాలని కోరారు. **ఇది చాలా పెద్ద స్కాం: ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు..** లిక్కర్పై ప్రత్యేకమయిన శ్రద్ధ బీజేపీ పెట్టిందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. మ్యానిఫెక్షరింగ్ కంపెనీలు జగన్ బినామీలే నడిపారన్నారు. 100 కోట్లు, 200 కోట్లు చేసిన వాళ్లే 6 నెలలుగా జైలులో ఉన్నారన్నారు. ఇది చాలా పెద్ద స్కాం అని ఓపెన్ హార్ట్ విత్ ఆర్కేలో చెప్పానని తెలిపారు. దీనిపై సీబీ సీఐడీ, సీబీఐలతో విచారణ చేయించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి ఎసరు?

## హైకోర్టులో బిగుసుకున్న అనర్హత కేసు

- 142 ఆస్తులను అఫిడవిట్లో చూపకుండా దాచిన పెద్దిరెడ్డి
- పూర్తి సాక్ష్యాధారాలతో హైకోర్టులో రామచంద్ర యాదవ్ పిటిషన్
- మదనపల్లె రికార్డుల దహనం వెనుక కారణం ఈ కేసే?

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి.. వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఇక ఎమ్మెల్యే పదవి కూడా కోల్పోయే ప్రమాదాల్లో పడ్డారు. ఎన్నికల అఫడవిట్ లో ఆయన చూపని ఆస్తులను లెక్కకట్టి.. పక్కా ఆధారాలతో బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ హైకోర్టులో వేసిన పిటిషన్ విచారణ ఇప్పుడు కీలక దశలో ఉంది. బుధవారం హైకోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఇరు పక్షాల న్యాయవాదులు సహా, పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి కూడా వచ్చారు.. పెద్దిరెడ్డి అనర్హుడిగా మారితే.. తర్వాత స్థానంలో ఉన్న చల్లా రామచంద్రరెడ్డి ఎమ్మెల్యే అవుతారు.. ఆయన కూడా ఈ కేసులో ముఖ్యమే, ఆయనను కూడా విచారణలో భాగస్వామి చేస్తూ నోటీసులు ఇవ్వండి, ఇంప్లీడ్ చేయండి అని హైకోర్టు ఆదేశించింది.. ఇది ఈ కేసులో కీలక పరిణామం..

**ఆ 142 ఆస్తులు పూర్తిగా ఆధారాలున్నాయి..** ఈ పిటిషన్ వేసిన రామచంద్ర యాదవ్ పకడ్బందీగా వ్యవహరించారు.. తెరవెనుక వ్యూహాత్మకంగా పావులు కదిపారు.. అత్యంత కీలకమైన ఆధారాలు సేకరించారు. పెద్దిరెడ్డిని అనర్హుడిగా చేయాలంటే కావాల్సిన అన్ని రకాల ఆధారాలు సేకరించి, పెద్దిరెడ్డి తప్పించుకునే మరో దారి లేకుండా చేసి, కోర్టులో పిటిషన్ వేశారు. అందుకే ఎన్నికలకు సంబంధించి హైకోర్టులో ఎన్ని పిటిషన్లు దాఖలైన సీరియస్ గా తీసుకొని హైకోర్టు ఈ పిటిషన్ లో మాత్రం విషయం ఉండడంతో విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులిచ్చి, ఈరోజు ఇంప్లీడ్ కూడా ఆదేశించింది.. పెద్దిరెడ్డి అఫడవిట్ క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆయన దాచిన ఆస్తులు చాలానే కనిపిస్తాయి. ఎవరూ ఏమి చేయలేరు, ఎవరూ అంత వరకు వెళ్ళలేరు, ఏదైనా చేసేయొచ్చు, ఎవర్నైనా మోసం చేసేయొచ్చు.. అనే ధీమాతో, మదంతో పెద్దిరెడ్డి అక్రమాస్తులను దాచి పెట్టారు.. ఈ పిటిషన్ లో మొత్తం ఆధారాలు అన్ని ఇచ్చాము, ఆస్తుల లెక్కలు, భూ రికార్డులు, వివరాలు అన్నీ ఇచ్చాము.. ఆ 142 భూ రికార్డులు పెద్దిరెడ్డి, ఆయన భార్య పేరిట ఉన్నవే.. అవేమి ఆయన అఫడవిట్ లో చూపించలేదు.. ఎప్పటికీ అన్యాయాన్ని గెలవనీయను.., అక్రమాలను సహించను, అరాచకాల్ని భరించను అందుకే పెద్దిరెడ్డిపై అనర్హత వేటు పడినా నేను ఎమ్మెల్యే అవ్వను.. కానీ అక్కడ న్యాయం గెలవడం ముఖ్యం, అక్రమార్కుడు ఓటమి ముఖ్యం, పెద్దిరెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగానే కాదు, అసలు రాజకీయాల్లోనే ఉండకూడదు అందుకే నా పోరాటం అని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు..



**మదనపల్లె రికార్డుల దహనంకి, దీనికి లింకు..** ఈ కేసుని పూర్తిగా పరిశీలిస్తే దీనిలో పేర్కొన్న 142 అక్రమాస్తుల వివరాలు మదనపల్లె సబ్ కలెక్టరేట్ పరిధిలోనే ఉన్నాయి.. కోర్టు విషయాన్నీ సీరియస్ గా తీసుకోవడం, ఎన్నికల అధికారి కూడా కోర్టుకి వెళ్లి సమాధానం చెప్పుకోవడంతో కేసులో సీరియస్ అంశం, సంచలన అంశం బయటకు వచ్చే అవకాశం కనిపిస్తుంది.. అందుకే ఈ పిటిషన్ దాఖలైనప్పటి నుండి తప్పించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్న పెద్దిరెడ్డి, చివరికి వేరే దారి లేక, చట్టానికి దొరకకుండా ఉండేందుకు, ఆధారాలు దొరకకుండా ఉండేందుకు మదనపల్లె సబ్ కలెక్టరేట్ లోని రికార్డులను తగలబెట్టించారు అనేది అనుమానించాల్సిన విషయమే.. ఈ కేసులో, ఈ లింకులో మొత్తం తలదూర్చి కూపీలాగితే కొని సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం కనిపిస్తుంది.

## ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటే
# జగన్ ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం ఏముంది

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఉనికి లేదని. అందుకే ఢిల్లీలో తన ఉనికి చాటుకోవడానికి వెళ్ళాడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆరోపించారు. ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ కు ఏం చేశారని తామంతా ప్రశ్నలు వేస్తామని వెళ్లిపోయాడన్నారు. జగన్ ఢిల్లీకి వెళ్ళటం తుగ్లక్ ఆలోచనని మీడియాతో అన్నారు. తుగ్లక్ పాలన చేసి తుగ్లక్ రోడ్లో నిరసన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ ని పట్టించుకునే వాళ్ళు ఎవరూ లేరని తెలిపారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్పై
# త్వరలో నిర్ణయం-నాదెండ్ల



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై మంత్రి నాదెండ్ల మనోహర్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని బుధవారం నాటి అసెంబ్లీలో ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని ఆయన అసెంబ్లీలో స్పష్టం చేశారు. ఈ పథకం అమలు చేయటం ద్వారా ఏడాదికి ప్రభుత్వంపై ఎన్ని వేల కోట్ల భారం పడుతుందనేది అధ్యయనం కొనసాగుతోందని, అదే విధంగా పథకం అమలు చేయాలంటే ప్రభుత్వం ద్వారా జరిగే లబ్ది నేరుగా గ్యాస్ కంపెనీలకే సిలిండర్ డబ్బులు చెల్లించాలా లేక..లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు వేయాలా అనేదానిపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన ఇతర హామీల అమలు పైన కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం పైన అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టత ఇచ్చారు. ఎన్నికల ముందు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా కుటుంబంలోని బడికి వెళ్లే ప్రతీ విద్యార్థికి రూ 15 వేలు తల్లికి వందనం పేరుతో అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. తల్లితండ్రులు, మేధావులతో చర్చించి విధి విధానాలను ఖరారు చేయనున్నారు. అదే విధంగా ప్రతీ మహిళకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం పైన హామీ ఇచ్చారు.

# కేజీబీవీ విద్యార్థినులకు ఏఎన్ఎంలే తల్లిదండ్రులు

- సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు



ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి: కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినిల ఆరోగ్యం, భద్రత పరంగా నిరంతరం సేవలు అందిస్తున్న ఏఎన్ఎంలు విద్యార్థులకు తల్లిదండ్రుల కంటే ఎక్కువ అని సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం సమగ్ర శిక్షా, ఎయిమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో కేజీబీవీల్లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎంలకు ఐదు విడతలుగా మూడు రోజుల పాటు శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఎయిమ్స్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మంగళగిరి డైరెక్టర్ ప్రొ. డా. మాధబనంద కర్ (.్రా ) గారు, కేజీబీవీ సెక్రటరీ డి. మధుసూదనరావు , కేజీబీవీ, ఎయిమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ... కేజీబీవీల్లో ప్రతి విద్యార్థినికి పౌష్టికాహార లోపం ఏర్పడకుండా రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు అధిగమించేలా సకాలంలో మందులు అందించడంలో ముందుండాలని కోరారు. విద్యార్థినులు మానసికంగా ఇబ్బంది గురవుతున్నారంటే ముందుగానే పసిగట్టి వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. విద్యార్థినిలకు ఆరోగ్యం బాగాలేకపోతే అత్యవసరమైతే సమీపంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రికైనా తీసుకెళ్లడంలో చొరవ చూపాలి, విద్యార్థినిలకు సురక్షిత తాగునీరు, దోమల భారీ నుండి రక్షణ కల్పించడంలో ప్రిన్సిపల్ కు సమాచారమివ్వాలన్నారు.

అనంతరం ఎయిమ్స్ మంగళగిరి డైరెక్టర్ ప్రొ. డా. మాధబనంద కర్ ప్రసంగిస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యాశాఖ,సమగ్ర శిక్షా తరపున నిర్వహించడం సంతోషం, కేజీబీవీ విద్యార్థినిలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని సూచించారు.

# గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు

**- నిందితులకు మరో 14 రోజులు రిమాండ్**

అమరావతి బ్యూరో ప్రతినిధి : గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో నిందితులకు మరో 14 రోజులపాటు రిమాండ్ న్యాయస్థానం పొడిగించింది. ఈ నెల 10న న్యాయస్థానం ఇచ్చిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియడంతో నిందితులను స్థానిక కోర్టుకు పోలీసులు హాజరుపర్చారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం మరో 14 రోజులు రిమాండ్ పొడిగిస్తూ తీర్పును ఇచ్చింది. నిందితులను మళ్లీ నూజివీడు సబ్ జైలుకు పోలీసులు తరలించారు

# అదుపులో ఎంపిడిఓ కేసులోని నిందితులు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎంపీడీవో వెంకట రమణారావు ఆత్మహత్య కేసులో ని నిందితులను పోలీసులు అదువులోకి తీసుకున్నారని పోలీసు వర్గాల కథనం. వీరిని రాజస్తాన్ లో అదువు తీసుకున్నారు. వేంకటరమణరావు లేఖ ఆధారంగా పోలీసులు.దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు ముందు ఎంపిడిఓ రాసిన లేఖపై పోలీసులు. లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నారు. మరోవైపు సైబర్ నేరగాళ్ల ప్రమేయంపై పోలీసులు.దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే రెండు బృఎందాలను ఇతర రాష్ట్రాలకు పోలీసులు. వెళ్లారు. రెండు రోజుల్లో సైబర్ నిందితులను మిడియా ముందు ప్రవేశ పెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# మహిళలకు రక్షణ కల్పించాలి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎన్డీఏ కూటమి హోం మినిస్టర్ వంగలపూడి అనిత గారిని భారతీయ జనతా పార్టీ మహిళామోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్తో, అనుచరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపటంతో పాటు రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాల మేర రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా మహిళలు,బాలికల మీద జరుగుతున్న అఘాయిత్యాల గురించి హోం మినిస్టర్ మెమొరాండం ఇవ్వటం జరిగింది.


# టీడీపీ కేంద్ర కార్యాలయానికి క్యూ కట్టిన వైసీపీ బాధితులు

- వినతులు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్
- భూముల సమస్యలపైనే అత్యధిక అర్జీలు

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో కలిసి రాష్ట్ర రెవిన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వీటిల్లో అత్యధిక భాగం గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమణలు, అక్రమాలకు సంబంధించిన వినతులే ఉన్నాయి. తమ భూములను ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు, ముసలివారు పెద్ద సంఖ్యలో వచ్చి వినతలు ఇచ్చారు. అలాగే తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని మరికొంత మంది కోరారు. గ్రామ సహాయకుల సంఘం ప్రతినిధులు మంత్రి అనగానిని కలిసి గత వైసీపీ ప్రభుత్వం తమకొస్తున్న డీ ఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని, తమకు న్యాయం చేయాలని కోరారు. విద్యా, విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించి కూడా వినతులు వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని వినతులను స్వీకరించి శాఖల వారీగా విభజించి ఆయా సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఠాపురంలో తనకున్న 4 సెంట్ల భూమిని వైసీపీ నేత ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని రేపల్లే నియోజకవర్గం గూడవల్లికి చెందిన జి.వాణీశ్రీ చెప్పారు. తన తల్లితండ్రులు తనకు పసువు కుంకుమ కింద ఇచ్చిన 33 సెంట్ల స్థలం పైన వైసీపీ నేతల కన్నులు పడ్డాయని, ఆ భూమిని చౌకగా కొట్టేసేందుకు తనను అమ్ముకోనివ్వకుండా గత ఏడాది కాలం నుండి ఇబ్బందులు పెడుతున్నారని మాచర్లకు చెందిన బత్తుల లక్ష్మి చెప్పారు. రేపల్లేలో తన పేరు మీద ఉన్న స్థలం, రెండస్థుల ఇళ్లు అసైన్ ల్యాండ్ జాబితాలో చేర్చారని, కానీ తాను 20 ఏళ్ల పై నుండి ఈ ఆస్థికి అన్ని రకాల పన్నులు కడుతున్నానని, తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, తనకు న్యాయం చేయాలని రెపల్లేకు చెందిన భారతీ మంత్రి అనగానిని కోరారు. ఇలా బుధవారం వచ్చిన అర్జీల్లో 90 శాతం వరకు భూములకు సంబంధించిన సమస్యల వినతులే వచ్చాయి. వీటన్నింటికీ అధికారులకు పంపించి పరిష్కారం చూపిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అర్జీదారులకు హామీనిచ్చారు.

## జులై 31న పాలిటెక్నిక్లలో
# మిగిలిఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

- సీట్లను స్పాట్ అడ్మిషన్ విధానంలో భర్తీ
- సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు గణేష్ కుమార్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పాలిసెట్ తుది దశ కౌన్సిలింగ్ ముగిసిన నేపథ్యంలో మిగిలి ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ విధానంలో భర్తీ చేయనున్నట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, అడ్మిషన్ల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్లలో మిగిలి ఉన్న సీట్లను పాలిసెట్ అర్హత కలిగిన, అర్హత లేని అభ్యర్థులచే అయా పాలిటెక్నిక్ ల స్థాయిలో భర్తీ చేస్తారన్నారు. పాలిటెక్నిక్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు ఖాళీ సీట్ల కోసం సంబంధిత పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్లను సంప్రదించి స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తులను సమర్పించాలన్నారు. అయా పాలిటెక్నిక్ లలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను శాఖలు, క్యాటగిరీల వారీగా జులై 27న నోటీస్ బోర్డులో ప్రదర్శిస్తారన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, నిర్ధేశించిన రుసుముతో జులై 31న వ్యక్తిగతంగా విద్యార్థులు సీటు ఆశిస్తున్న పాలిటెక్నిక్లకు హాజరు కావాలని కన్వీనర్ స్పష్టం చేసారు. పాలిసెట్ కౌన్సెలింగ్ ద్వారా ఇప్పటికే కేటాయింపు పొందిన, కోర్సులో ప్రవేశం తీసుకున్న అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్కు అర్హులు కాదన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించబోదని గణేష్ కుమార్ వివరించారు.

